క్లుప్తంగా

పరిమితికి మించి వైద్యం చేస్తే కేసులు

దుమ్ముగూడెం: ఆర్‌ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు పెట్టడానికి సైతం వెనకాడబోమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రాజ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆర్ ఎంపీలతో సీఐ దోమల రమేష్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యాంటీబయాటిక్ డోసులు ఇవ్వొద్దని, క్రిటికల్ కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఏరియా ఆస్పత్రులకు పంపించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలి కానీ ఆర్‌ఎంపీల దగ్గరికి చికిత్సకోసం వెళ్లొద్దన్నారు. తెలియచేశారు. అనంతరం ఆర్లగూడెం వెల్నెస్ సెంటర్‌ను సందర్శించి 24 అవర్స్ అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లారెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీసర్ హనుమంతు, హెచ్ఈఓ వీసాల కృష్ణయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, ధర్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 15 నుంచి నవరాత్రి ఉత్సవాలు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 15 నుంచి 24 వరకు శ్రీలక్ష్మి శరన్నవరాత్రోత్సవాలు, దసరా పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయంలోని అమ్మ వారిని వివిధ అవతారములలో పూజలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆలయంలో 22వ తేదీ నుంచి 24 వరకు పవిత్రోత్సవాలు, విజయదశమి రోజున ఉదయం 11 గంటలకు శ్రీ స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయంలో జరిగే ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్‌గా రాములు

భద్రాచలంఅర్బన్: ఏఐటీయూసీ భద్రాచలం పట్టణ కన్వీనర్‌గా రాయల రాములు ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఏఐటీయూసీ పట్టణ సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. కో కన్వీనర్‌గా లంకపల్లి విశ్వనాథ్, కన్వినింగ్ కమిటీ సభ్యులుగా గుంజ చెన్నకేసవ, భైరు వరలక్ష్మి, జక్కం గోపి, రమేష్, పులమ్మ, బత్తుల నర్సింహులు, చిట్టిమల్ల అనిల్లను ఎన్నుకున్నట్టు ఏఐటీయూసీ నాయకులు మారెడ్డి శివాజీ ప్రకటించారు.

అర్హులందరికీ 'గృహలక్ష్మి' ఇవ్వాలి

దుమ్ముగూడెం: అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని మండలంలోని పర్ణశాల పంచాయతీ పరిధిలో గల సీతానగరం గ్రామ మహిళలు సర్పంచ్ తెల్లం వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వారి గ్రామం గోదావరి వరద బాధిత ప్రాంతం కాబట్టిగృహలక్ష్మి పథకాన్ని అందరికీ ఇవ్వాలన్నారు. ఈటె సుహాసిని, నలగట్ల పార్వతి, మయూరి, సొంపల్లి సావిత్రి, కొప్పుల లావణ్య, జుట్టు రమణ, నర్సమ్మ, క్రాంతి కుమార్, నారాయణ, చుక్క, సాయి, సాంబశివకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి

భద్రాచలంటౌన్: కళాశాలకు వస్తున్న తమ పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణవేణి అన్నారు. కళాశాలలో శుక్రవారం ఒకేషనల్, ఆర్ట్స్, సైన్స్ విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కళాశాల నుంచి ఇంటికి వచ్చిన తరువాత వారి ప్రవర్తన, నడవడికను పరిశీలించాలని, పాఠ్యాంశాలను ఆరా తీసి వాటిని చదువుతున్నరా లేదా అని పరిశీలించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీదే గెలుపు



ప్రచారం చేస్తున్న నాయకులు

అన్నపురెడ్డిపల్లి: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జెడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పెంట్లం గ్రామంలో శుక్రవారం గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ కార్డులపై ప్రచారం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ , నాయకులు జమలయ్య, పర్సా మాధవరావు, రాజు పాల్గొన్నారు.

దమ్మపేట: మండలంలోని దమ్మపేట, సుధాపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. నాయకులు అలపాటి ప్రసాద్, అత్తూలూరి వెంకటరామారావు, యర్రగొర్ల రాధాకృష్ణ, గుత్తా రాజా, కొయ్యల అచ్యుతరావు, కెవి సత్యనారాయణ, రావు రవిశంకర్, వాసం శ్రీను, చామర్తి గోపిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందించడమే లక్ష్యం

● సీఎం అల్పాహార పథకం ప్రారంభం



అశ్వాపురం: అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

అశ్వాపురం: విద్యార్థులకు బలమైన పోషకాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టిందని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మండల పరిధిలోని జగ్గారంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు. నెహ్రూ ప్రింటర్స్ కొత్తగూడెం వారు రూ.1 లక్షతో డిజిటల్ తరగతుల సామగ్రి వితరణ చేయగా డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్ సున్నం రాంబాబు, హెచ్‌ఎం భాస్కరసూరి, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ కమిటీ బాధ్యులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

మూడేళ్ల ముందు ప్రారంభించి ఉంటే బాగుండేది: ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్: విద్యార్థులకు అల్పాహారం అందించే ఈ పథకం చాలా మంచిదని, కానీ ఎన్నికలకు రెండు నెలల ముందు కాకుండా మూడేళ్ల ముందు ప్రారంభిస్తే ఇంకా బాగుండేదని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. పట్టణంలోని తాతగుడి సెంటర్ ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో ఆయన అల్పాహార పథకంగాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు. ఎంఈఓ సున్నం సమ్మయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



భద్రాచలంటౌన్: అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే వీరయ్య



అశ్వారావుపేటరూరల్: అల్పాహారం బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా తదితరులు

అల్పాహారంతో ఆరోగ్యం: ఎమ్మెల్యే మెచ్చా..

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన అల్పాహారం పథకంతో విద్యార్థులకు మేలు చేయడంతోపాటు ఆరోగ్యాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక డ్రైవర్స్ కాలనీలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన అల్పాహారం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో అల్పాహారం బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరామ్మూర్తి, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ డెకంట్ల కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెరవేరిన దశాబ్దాల కల..



పినపాక: అగ్నిమాపక కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తున్న విప్ రేగా కాంతారావు

పినపాక: అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో దశాబ్దాలుగా మండల ప్రజలు ఎదురుచూసిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ విప్ రేగాకాంతారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన ఎన్నో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం ఎంపీపీలు గుమ్మడి గాంధీ, రేగ కాళిక, ఎంపీడీఓ చంద్రశేఖర్, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మణుగూరు రూరల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతీ పండుగకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ క్రీడా కిట్ల పంపిణీ...

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటి ఆధ్వర్యంలో పట్టణ క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ క్రీడా కిట్లను విప్ రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర క్రీడారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలి



మణుగూరు టౌన్: మాట్లాడుతున్న అనిల్

మణుగూరు టౌన్: బూత్ ఏజంట్లు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని, అన్ని వర్గాలకు చేరువై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చబోయే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ అనిల్ అన్నారు. శుక్రవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చందా సంతోష్, తాళ్లూరి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నాయకులు డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు.

గురజాల గోపి సస్పెండ్...

గతంలో మణుగూరు మండలాధ్యక్షుడిగా కొనసాగి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు, అక్రమాలకు పాల్పడుతున్న గురజాల గోపిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మొహ్మద్ ఖాన్ తెలిపారు. కాటబోయిన నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు పీరినాకి నవీన్, ఇక్బాల్ హుస్సేన్, రామనాధం, ఓరుగంటి భిక్షమయ్య, కృష్ణారెడ్డి ఉన్నారు.

పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గంలోని 176 మంది కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్లకు పోలింగ్‌పై శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఎల్డీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ డా.అనిల్ హాజరై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కాంగ్రెస్ భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాధ్యక్షులు సరెళ్ల నరేష్, లంక శ్రీనివాసరావు, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్, ఎల్‌ఎస్‌ఈఎం కోఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతరేల రవికుమార్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్, నాయకులు శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, బత్తుల తిరుపతయ్య, సోడి చలపతి, చింతరేల సుధీర్, ఎడారి ప్రదీప్, వెంకటేష్, రాసమల్ల రాము, శ్యామ్ బసవరాజు, కాపుల శ్రీను, సాంబశివరావు, లంకా శివ, సిద్ధి గణేష్, సిద్ధి రాకేష్, కోడి చంటి, రాంప్రసాద్, రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, మద్దేటి జయ, కట్ట కళ్యాణి, జానకిరాణి, వసీమా, హసీనా, సోంపాక నీరజ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక పురోభివృద్ధి

అశ్వారావుపేటరూరల్: విద్యను అభివృద్ధి చేసుకోగలిగితేనే సామాజిక పురోభివృద్ధి జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్లోగల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎస్‌ఆర్ నిధులతో మంజూరు చేసిన సైకిళ్లను ఆయన విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ పెండెకంట్ల కృష్ణయ్య, హెచ్‌ఎంలు హరిత, పద్మావతి, సీహెచ్ వెంకయ్య, సీఆర్‌పీలు ప్రభాకరాచార్యులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆధార్‌కేంద్రం ఏర్పాటు చేయాలి

అశ్వాపురం: మండలంలో ఆధార్ కేంద్రంలేక 24 గ్రామ పంచాయతీల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్తూ వ్యయ ప్రయాసలకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీపీ ముత్తినేని సుజాత అదనపు కలెక్టర్ రాంబాబుకు విన్నవించారు. మండల పరిధిలోని జగ్గారంలో శుక్రవారం పర్యటించిన అదనపు కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి తక్షణమే మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

బతుకమ్మ చీరల పంపిణీ

దుమ్ముగూడెం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సర్పంచ్ సరియం రాజమ్మ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ మణిధర్, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ములకలపల్లి: నగదు అందజేస్తున్న మిత్రబృందం

ములకలపల్లి: అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి మిత్రులు ఆర్థికసాయాన్ని అందించి, ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని చౌటిగూడెం గ్రామానికి చెందిన వర్సా లక్ష్మయ్య ఇటీవల చనిపోగా పాల్వంచ ఆశ్రమ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు కరుటూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం మృతుని భార్య రమాదేవికి రూ.10 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మోహన్, ప్రవీణ్, నాగేశ్వరరావు, నర్సింహారావు, రమేష్, ఖబీర్, రవికుమార్, రవీందర్, వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని ఆనందాపురం గ్రామానికి చెందిన చింతనిప్పు అరుణ్‌కుమార్ పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం అరుణ్‌కుమార్‌కు రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. సొసైటీ సభ్యులు బాజి, ప్రసాద్, అనిల్‌రామ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్

భద్రాచలంఅర్బన్: ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ రౌడీషీటర్లకు హెచ్చరించారు. ఎస్పీ డా .వినీత్ ఆదేశాల మేరకు భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక రౌడీషీటర్లకు శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల ఏడాది కావడంతో మీ అందరి పై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందని ఏఎస్పీ పరితోష్ పంకజ్ రౌటీ షీటర్‌లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు మధు ప్రసాద్, పీవీఎస్.రావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోటీలు నిర్వహించాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐ తదితరులు

చర్ల రూరల్: చర్లలో క్రీడాకారులకు, కళాకారులకు కొదవలేదని ప్రశాంత వాతావరణంలో క్రీడా పోటీలను జరుపుకోవాలని సీఐ బి.రాజగోపాల్ అన్నారు. శుక్రవారం పాతచర్ల గడింకోట క్రీడా మైదానంలో అంతర్ రాష్ట్ర టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రమణమూర్తి, మణికుమార్ మాట్లాడుతూ.. 15 నుంచి జరగబోయే హండ్రెడ్ బాల్ క్రికెట్‌లో విజేతలకు రూ.లక్షా ఇరవై వేలు, రన్నర్స్‌కు రూ.60 వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగు రమేష్ బాబు, ఎంపీడీఓ జి.రవీంద్ర ప్రసాద్, ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి, ఎంపీపీ కోదండరామయ్య, సర్పంచ్ కాపుల కృష్ణ, చీమల మర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ, కొత్తపల్లి ఆంజనేయులు, సోయం రాజారావు, దొడ్డి తాతారావు, కారం నరేష్, వీర్రాజు, రామారావు, తోటమళ్ల వరప్రసాద్, కార్యదర్శి కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉంజుపల్లిలో నేడు వైద్యశిబిరం..


చర్ల రూరల్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం చర్ల మండలం ఉంజుపల్లి గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చర్ల వైద్య ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం



మణుగూరు రూరల్: పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మణుగూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంటలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం వీహెచ్‌ఎస్‌ఎన్‌సీ సమావేశం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యులు పావని రమాదేవి, రాధా, విజయకుమారి, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: మొద్దులమాడ గ్రామంలో..

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీలో పరిధిలోని మొద్దులమాడ గిరిజన గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాందాస్ నాయక్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్‌రావు, హెచ్‌ఈ ఓ రాజు, హెచ్‌ఎస్ శ్రీనివాస్, ఎంటీఎస్ విజయ్‌రెడ్డి, సత్యనారాయణ, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

భద్రాచలంఅర్బన్: ట్రాఫిక్‌నకు అంతరాయం కల్గిస్తూ వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్డుపై పార్క్ చేసిన లారీలను, ఆటోల యజమానులకు శుక్రవారం జరివానా విధించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్లపైకి షాపుల సరుకులను పెట్టవద్దని, నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశంలోనే వాహనాలు పెట్టే విధంగా షాపులకు వచ్చే ఖాతాదారులకు సూచించాలన్నారు. ట్రాఫిక్ ఏఎస్సైలు, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రార్థనా పండుగలకు తరలిరండి

చర్ల: ఈనెల 9 నుంచి 15 వరకు తేగడలో క్రీస్తు రాయబారుల సహవాసం వారి సహకారంతో నిర్వహించబడుతున్న ఉపవాస ప్రార్థనల ముగింపు ప్రార్థనా పండుగలకు తరలిరవాలని సీయోను ప్రార్థనా మందిరం పాస్టర్ జె కిరణ్ కోరారు. శుక్రవారం చర్లలో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

భద్రాచలం పంచాయతీ ఈఓగా శ్రీనివాసరావు?

భద్రాచలంఅర్బన్: భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ ఈఓగా శ్రీనివాసరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు సమాచారం. ఖమ్మం రూరల్‌లో ఎంపీఓ స్థాయిలో ఉద్యోగం విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రావు భద్రాచలం ఈఓగా బదిలీ అయ్యినట్లు విశ్వసనీయ సమాచారం.

కమ్యూనిస్టులు ప్రజల పక్షం

భద్రాచలంఅర్బన్: ఎన్నికలప్పుడే అధికార ప్రతిపక్ష పార్టీలకు సమస్యలు గుర్తుకొస్తాయని, ఎలాంటి సమయంలోనైనా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో రాయల రాములు అధ్యక్షతన పట్టణ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికార, ప్రతిపక్ష పార్టీల రాజకీయ క్రీడలను ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్, నాయకులు మరెడ్డి శివాజీ, బత్తుల నర్సింహులు, మీసాల భాస్కరరావు, లంకపల్లి విశ్వనాథ్, శివప్రసాద్, హిమాం ఖాసీం, జక్కం గోపి, సింగు కోటి, రాజుదేవ నాగరాజు, ఏడుకొండలు, బాబు, మారెడ్డి గణేష్, ప్రదీప్, కొలిపాక శివ, రాయల సాయి కిరణ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ కేసులు నమోదు

దమ్మపేట: రానున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. శుక్రవారం మండలంలోని లచ్చాపురం, మండలపల్లి, పెద్దగొల్లగూడెం, చెన్నువారిగూడెం గ్రామాలకు చెందిన దుక్కిపాటి తిరుపతిరావు, బేతమాల మహేష్, యాట్ల మంగారావు, జక్కం శ్రీనులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్సై రవికుమార్ తెలిపారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన..

చర్ల రూరల్: మండలంలోని గ్రామాలకు మంజూరైన సీసీ రోడ్ల పనులకు ఎంపీపీ కోదండ రామయ్య, చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సోయం రాజారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడొద్దు..



పినపాక: ఆదివాసీలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



చర్ల రూరల్: పర్యటిస్తున్న అటవీ అధికారులు

పినపాక: వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని కాపాడటానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఏడూళ్ల బయ్యారం రేంజ్ అధికారి తేజస్విని అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఆదివాసీ గ్రామాలైన టేకులగుంపు, చింతపాడు, ఇప్పల గుంపు, ఎర్రగుంట గ్రామాల్లో ఆదివాసీలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి ఉచ్చులు, బాణాలను స్వాధీనం చేసుకొని వారికి అవగాహన కల్పించారు.

చర్ల రూరల్: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని చర్ల అటవీశాఖ రేంజర్ పి.ఉపేంద్ర అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చర్ల రేంజ్ పరిధిలోని సుబ్బంపేట బీటు అటవీప్రాంతంలో పర్యటించి వన్యప్రాణులు సంచరించే ప్రదేశాలలో అడుగుజాడలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌ఓ పి.సంతోష్ కుమార్, ఎఫ్‌బీఓలు కె.శ్రీరాములు, యం.రామకృష్ణ, టీ.యల్.ప్రసాద్, రవీందర్, భద్రమ్మ, భవాని, పార్వతి, శివయ్య, బేస్ క్యాంపు హెల్పర్స్ పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలు వెలికితీయాలి



దుమ్ముగూడెం: క్రీడా సామగ్రి అందజేస్తున్న తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం: గ్రామాల్లోని యువత క్రీడాకారులు ప్రభుత్వం అందజేసిన క్రీడాపరికరాలను ఉపయోగించుకుని తమ క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలని బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు. మండలంలోని పలు పంచాయితీలో ప్రభుత్వం అందచేసిన క్రీడా పరికరాలను శుక్రవారం క్రీడాకారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సర్పంచ్‌లు తెల్లం వరలక్ష్మి, మట్టా వెంకటేశ్వరరావు, కారం జయ, మడి రాజేష్, మిడియం జయ, పంచాయతీ సెక్రటరీలు ప్రసాద్‌రెడ్డి, శైలజ, సందీప్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



దమ్మపేటలో..

దమ్మపేట: మండలంలోని పలు పంచాయతీల్లో క్రీడాకారులకు, క్రీడా సామగ్రిని జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. మండలంలోని పట్వారిగూడెం, అంకంపాలెం తదితర గ్రామ పంచాయతీల పరిధిలోని క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ తదితర ఆటలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని, జెడ్పీటీసీ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కాకా అనూష, అంజలి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, భరత్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.